నమస్తే తెలంగాణ నిపుణ III Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 1 అక్టోబర్ 2023

ఐఎండీ ప్రతి రోజు విడుదల చేసే హెచ్చరికల్లో గ్రీన్ హెచ్చరిక ?
ఆల్ ఈస్ వెల్ (ఎటువంటి ఇబ్బందులు లేవు)

ఐఎండీ విడుదల చేసే ఎల్లో అలెర్ట్ దేన్ని సూచిస్తుంది?
రోజు వారి కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుందని

భారతదేశ వాతావరణ పరిశోధన కేంద్రం ఎక్కడ ఉంది?
పుణె

దేశంలో ఏ నగరాన్ని 'సిటీ ఆఫ్ లేక్స్' అని పిలుస్తారు?
ఉదయ్‌పూర్

# చతురస్రాకార పొలం వైశాల్యం 1024 చ.మీ అయితే దాని భుజం ?

## ఎస్‌జీటీ - మ్యాథ్స్

డీఎస్సీ స్పెషల్



1. 73°ల యొక్క పూరక కోణము
**Complementary angle of 73° ( In degrees)**
1) 17 2) 18 3) 27 4) 7

**Solution:**
**Answer - 1**
73° ల యొక్క పూరక కోణము = 90 - 73
= 17°
($\because 73^0 + 17^0 = 90^0$; $73^0, 17^0$ లు పూరక కోణాలు)

2. క్రింది వాటిలో సంపూర్ణ ఘనము
**Perfect cube among the following.**
1) 14 2) 100 3) 196 4) 512

**Solution:**
**Answer - 4**
$1^3 = 1, 2^3 = 8, 3^3 = 27, 4^3 = 64, 5^3 = 125, 6^3 = 216,$
$7^3 = 343, 8^3 = 512, 9^3 = 729, 10^3 = 1000$
∴ స్పష్టంగా ఇచ్చిన optionలలో 512 మాత్రమే సంపూర్ణ ఘనము

3. రెండు సంఖ్యల గ.సా.భా4 మరియు క.సా.గు 24 అందులో ఒక సంఖ్య 8 అయిన మరొక సంఖ్య
**If HCF of two numbers is 4 and their LCM is 24 and one number is 8. Then the other number is**
1) 8 2) 10 3) 12 4) 14

**Solution:**
**Answer - 3**
$a \times b = L \times G$
$\Rightarrow a = \frac{24 \times 4}{8} = 12$
క.సా.గు, గ.సా.భాల లబ్ధం ఇచ్చిన సంఖ్యల లబ్ధానికి సమానం కావున $L \times G = 4 \times 24 = 96$ కి ఇచ్చిన optionలలో 12చే గుణిస్తే 96 వస్తుంది.

4. రమ వయస్సు 37 సం॥. సీత వయస్సు, రమ వయస్సు కంటే 18 సంవత్సరాలు ఎక్కువ అయితే సీత వయస్సు
**Rama age is 37 years. If Sita age is 18 years more than Rama age ?**
1) 45 2) 55 3) 60 4) 65

**Solution:**
**Answer - 2**
సీత వయస్సు = 37 + 18 = 55

5. 96 సెం.మీ. పొడవుగల దారమును 6 సమాన భాగాలుగా విడగొట్టితే, ప్రతి సమాన భాగపు దారపు పొడవు (సెం.మీ.లలో
**If 96cm of thread is divided into 6 equal parts. Then the length of each part (in cm)**
1) 16 2) 14 3) 18 4) 24

**Solution:**
**Answer - 1**
$\text{Length of each part} = \frac{\text{Big Quantity}}{\text{Small Quantity}}$
= పెద్ద పరిమాణం / చిన్న పరిమాణం
$= \frac{96}{9}$
= 16cm

6. ఒక చతురస్ర భుజము 7 సెం.మీ. అయిన దాని చుట్టుకొలత (సెం.మీ.లలో)
**If side of a square is 7cm then its perimeter (in cm)**
1) 49 2) 38 3) 36 4) 28

**Solution:**
**Answer - 4**
Perimeter = 40a = 4×7= 28 cm.

7. ఒక పాఠశాలకు జూన్ మాసానికి మధ్యాహ్న భోజనం కొరకు 6 క్వింటాళ్ల బియ్యం పంపిణీ జరిగింది. పాఠశాల వారు ఆ బియ్యం నుండి 475 కి.గ్రా బియ్యంను వినియోగించారు. అయితే వినియోగించకుండా వున్న బియ్యం (కి.గ్రాలలో)
**A School received 6 quintels of rice for mid-day meal in the month of June. If they utilized 475 kg. Then the unutilized rice is (in Kgs)**
1) 115 2) 125 3) 150 4) 135

**Solution:**
**Answer - 2**
600 kg – 475 kg = 125 kg

8. $\frac{7}{12}$ యొక్క సంకలన విలోమం
**Additive inverse of $\frac{7}{12}$**
1) $\frac{12}{7}$ 2) $-\frac{12}{7}$ 3) $-\frac{7}{12}$ 4) $\frac{7}{12}$

**Solution:**
**Answer - 1**
a యొక్క సంకలన విలోమం =–a
a యొక్క సంకలన విలోమం = $\frac{1}{a}$
$\frac{7}{12}$ యొక్క సంకలన విలోమం = $-\frac{7}{12}$
$\frac{7}{12}$ యొక్క గుణకార విలోమం = $\frac{12}{7}$

9. $4.\overline{7}$ ను రూపములో $\frac{p}{q}$
**$4.\overline{7}$ is in the form of $\frac{p}{q}$ is**
1) $\frac{43}{9}$ 2) $\frac{9}{43}$ 3) $\frac{42}{7}$ 4) $\frac{7}{47}$

**Solution:**
**Answer - 1**
$4.\overline{7} = \frac{47-4}{9} = \frac{43}{9}$


10. చతురస్రాకార పొలం వైశాల్యం 1024 చ.మీ. అయిన దాని భుజము (మీటర్లలో)
**The area of a square field 1024 sq.m then find its side (in meters)**
1) 22 2) 42 3) 32 4) 12

**Solution:**
**Answer - 3**
$a^2 = 1024$
$\Rightarrow a = \sqrt{1024}$
= 32

∵
```
      32
  3 | 1024
  3 | 9
 62 | 124
    | 124
    |  x
```
$\sqrt{1024} = 32$

11. ABCD ఒక చతుర్భుజము AB || DC, AD || BC, $\angle A = 50^\circ$ మరియు అయిన $\angle B$ విలువ (డిగ్రీలలో)
**ABCD is quadrilateral AB || DC, AD || BC, $\angle A = 50^\circ$ then the value of $\angle B$ is (in degrees)**
1) 135 2) 90 3) 180 4) 130

**Solution:**
**Answer - 4**
$\angle A = 50^0, \angle B = ?$
$\therefore \angle A + \angle B = 180$
$\Rightarrow 50 + \angle B = 180$
$\Rightarrow \boxed{\angle B = 130}$




12. విషమబాహు త్రిభుజానికి గల సౌష్ఠవరేఖల సంఖ్య ?
**Number of lines of symmetry for a scalene triangle is ...**
1) 0 2) 1 3) 2 4) 3

**Solution:**
**Answer - 1**
విషమబాహు త్రిభుజంలో భుజాలు అసమానం కావున సౌష్ఠవరేఖలు వ్యవస్థితం కావు

13. 6 పుస్తకాల ఖరీదు రూ.210 అయిన 4 పుస్తకాల ఖరీదు (రూపాయలలో)
**If the cost of 6 books is Rs.210 then the cost of 4 books is (in rupees)**
1) 180 2) 160 3) 140 4) 40

**Solution:**
**Answer - 3**
6—210
4—?
4 పుస్తకాల ఖరీదు $= \frac{4 \times 210}{6} = 140$

14. 20,25,30ల క.సా.గు
**LCM of 20,25,30 is**
1) 310 2) 300 3) 200 4) 250


**Solution:**
**Answer - 3**
5 | 20, 25, 30
2 | 4, 5, 6
2, 5, 3
LCM = 5×2×2×5×3 = 300

15. **If $3(x+2) - 2(x-1) = 7$ then the value of x** (x విలువ ఎంత)
1) 2 2) -2 3) -1 4) 1

**Solution:**
**Answer - 3**
Given $3(x+2) - 2(x-1) = 7$
$\Rightarrow 3x + 6 - 2x + 2 = 7$
$\Rightarrow x + 8 = 7$
$\Rightarrow x = 7 - 8$
$\Rightarrow \boxed{x = -1}$

16. $\Delta ABC \cong \Delta DEF$ **If $\angle A = 30^\circ, \angle B = 45^\circ$ then** (అయితే) $\angle F$ **in degrees.**(డిగ్రీలలో)
1) 105 2) 150 3) 90 4) 180

**Solution:**
**Answer - 1**




$\angle A = 30^\circ, \angle B = 45^\circ$
$\therefore \angle C = 180 - (30 + 45)$
$= 105^0$
$\therefore \Delta ABC \cong \Delta DEF$ కావున $\angle C = \angle F = 105^0$

17. మొదటి 10 ప్రధానసంఖ్యల మధ్యగతము.
**Median of first 10 prime numbers is**
1) 7 2) 13 3) 17 4) 12

**Solution:**
**Answer - 4**
First 10 Prime Numbers(మొదటి పది ప్రధాన సంఖ్యలు)
$= 2, 3, 5, 7, \boxed{11, 13}, 17, 19, 23, 29$
$\therefore \text{Median} = \frac{11+13}{2} = \frac{24}{2} = 12$

18. 2 : 3 మరియు 4 : 5 విలోమనిష్పత్తుల బహుళ నిష్పత్తి 45 :x అయిన x కు సమానమైనది.
**The compound ratio of 2:3 and the inverse ratio of 4:5 is 45:x then x is equal to**
1) 45 2) 35 3) 24 4) 15

19. 1.999 ....ను p,q పూర్ణసంఖ్యలవుతూ, $q \neq 0$ అయ్యేటట్లు $\frac{p}{q}$ రూపంలో రాయగా, అది ....
**If 1.999 ..... is expressed in the form of $\frac{p}{q}$, where p and q are integers and $q \neq 0$, then it is ...**
1) $\frac{99}{10}$ 2) $\frac{1999}{1000}$ 3) 2 4) $\frac{1}{9}$

**Solution:**
**Answer - 3**
$1.999..... = 1.\overline{9}$
$= \frac{19-1}{9}$
$= \frac{18}{9}$
$= 2$

20. **The value of** $\frac{(4.27 \times 4.17) - (3.51 \times 3.51)}{4.27 + 3.51}$ విలువ
1) 0.7 8 2) 0.76 3) 7.78 4) 7.76

**Solution:**
**Answer - 3**
$\frac{(a \times a) - (b \times b)}{a+b} = \frac{a^2 - b^2}{a+b}$
$= \frac{(a+b)(a-b)}{a+b}$
$= a - b$

∴ Required value=4.27+3.51=0.76

21. $A = 5x^2 - 4x + 2, B = x^2 - 2x - 7$ **Then A+B** విలువ
1) $4x^2 - 6x + 5$ 2) $-4x^2 + 6x + 5$

**Solution:**
**Answer - 4**
$A + B = (5+1)x^2 + (-4-2)x + (2-7)$
$= 6x^2 - 6x - 5$

22. $\left(\frac{2}{3}\right)^9 = \left(\frac{3}{2}\right)^{-5}$ **Then the value of 5x is** అయితే 5x విలువ
1) 25 2) 5 3) -5 4) -25

**Solution:**
**Answer - 1**
$\left(\frac{2}{3}\right)^9 = \left(\frac{2}{3}\right)^5$
$\Rightarrow \boxed{x = 5}$
$\therefore 5x = 5 \times 5 = 25$

23. 3,5,4,5,4,3 దత్తాంశం యొక్క బాహుళకము
**The mode of the data 3,5,4,5,4,3 is**
1) 3 2) 5 3) 4
4) (బాహుళకం లేదు)

**Solution:**
**Answer - 4**
ఒక దత్తాంశంలో ఏదైతే ఎక్కువసార్లు పునరావృతం అవుతుందో, ఆ విలువను బాహుళకం అంటారు.

24. $2x^2yz$ సమాసం నందలి పదాల సంఖ్య
**Numbers of terms of expression $2x^2yz$ is**
1) 1 2) 2 3) 3 4) 4

**Solution:**
**Answer - 1**
$2x^2yz$ లోని పదాల సంఖ్య = 1

25. **If** $24.125 = 24 + \frac{1}{A} + \frac{2}{B} + \frac{5}{C}$ అయితే **AB** ల మొత్తం **then sum of A and B**
1) 100 2) 110 3) 1100 4) 1110

**Solution:**
**Answer - 2**
$24.125 = 24 + \frac{1}{10} + \frac{2}{100} + \frac{5}{1000}$
$24 + \frac{1}{A} + \frac{2}{B} + \frac{5}{C}$
$A = 10, B = 100$
$\therefore A + B = 10 + 100 = 110$

26. $a^2 - \frac{1}{16}$ కి సమానమైనది. **(is equal to )**
1) $\left(a + \frac{1}{4}\right)\left(a - \frac{1}{4}\right)$
2) $\left(a - \frac{1}{4}\right)\left(a - \frac{1}{4}\right)$
3) $\left(\frac{1}{4} - a\right)\left(\frac{1}{4} + a\right)$
4) $\left(\frac{1}{4} + a\right)\left(a + \frac{1}{4}\right)$

**Solution:**
**Answer - 1**
$a = 0$ రాయగా $a^2 - \frac{1}{16} = \frac{-1}{16}$
1. $\left(\frac{1}{4}\right)\left(\frac{-1}{4}\right) = \frac{-1}{16}$
2. $\frac{1}{16}$
3. $\frac{1}{16}$
4. $\frac{1}{16}$ ∴ సరైన సమాధానం 1

27. రూ. 5 మరియు రూ.0.50 గల నిష్పత్తి.
**The ratio of Rs.5 and Rs.0.50 is**
1) 100 :1 2) 50 : 1
3) 10 : 1 4) 5 : 1

**Solution:**
**Answer - 3**
$5 : 0.5$
$\Rightarrow 5 : \frac{5}{10}$
$\Rightarrow 5 : \frac{1}{2}$
$\Rightarrow 10 : 1$

28. $\frac{6}{13}$ ను $\left(\frac{-7}{16}\right)$ యొక్క ప్రత్యుమంచే గుణించగా
**Multiply $\frac{6}{13}$ by the reciprocal of $\left(\frac{-7}{16}\right)$**
1) $\frac{21}{104}$ 2) $\frac{-21}{104}$ 3) $\frac{96}{91}$ 4) $\frac{-96}{91}$

**Solution:**
**Answer - 4**
$\text{Reciprocal of } \frac{-7}{16} = \frac{-16}{7}$
$\therefore \frac{6}{13} \times \frac{-16}{7} = \frac{-96}{91}$

29. $\sqrt{17.64} = 4.2$ **then** $\sqrt{0.001764}$ విలువ
1) 0.42 2) 0.042
3) 0.0042 4) **0.00042**

30. $4^{2x} = 256$ **then find x** అయితే x విలువ ఎంత ?
1) 1 2) 2 3) 3 4) 4

**Solution:**
**Answer - 2**
$4^{2x} = 4^4$ $256 = 4 \times 4 \times 4 \times 4$
$\Rightarrow 2x = 4$
$\Rightarrow \boxed{x = 4}$

31. రూ॥ 62,500లకు $1\frac{1}{2}$ సంవత్సరానికి 8% చక్రవడ్డీ చొప్పున 6 నెలలకు ఒకసారి వడ్డీ లెక్కించే పద్ధతిలో అయ్యే వడ్డీ (రూ॥లలో)
**The interest on Rs.62,500 for $1\frac{1}{2}$ year at 8% per annum compounded half yearly is (in rupees)**
1) 7804 2) 7500 3) 16232 4) 5000

**Solution:**
**Answer - 3**
$62500 \times \frac{108}{100} \times \frac{108}{100} \times \frac{108}{100} = 78732$
$\therefore C.I = 78732 - 62500 = 16,232$


32. క్రింది నాల్గంకెల సంఖ్యలలో 'కాప్రేకర్ స్థిరాంకం' అని దేనినంటారు ?
**The following four digit number known as Kaprekar's constant.**
1) 7641 2) 7146 3) 6741 4) 6174

33. ఒక పనిని 30మంది మనుష్యులు 17 రోజులలో పూర్తి చేస్తారు. అదే పనిని 10 రోజులలో పూర్తి చేయుటకు కావలసిన అదనపు మనుష్యుల సంఖ్య.
**30 men can finish a work in 17 days. To finish the same work in 10 days. The number of extra men required is ...**
1) 21 2) 30 3) 51 4) 11

**Solution:**
**Answer - 1**
మ(M) రో(D)
పె $\begin{pmatrix} 30 & 17 \\ ? & 10 \end{pmatrix}$ త
కావలసిన మనుషుల సంఖ్య $= \frac{30 \times 17}{10} = 51$
అదనపు మనుషులు $= 51 - 30 = 21$

34. తుషార్ ఒక డజన్ నిమ్మకాయలను రూ.60కు కొని, 10 నిమ్మకాయలను రూ.40 చొప్పున అమ్మిన అతనికి వచ్చు లాభం లేదా నష్టాన్ని శాతంలో
**Tushar bought one dozen lemon as Rs.60 and sold at the rate of Rs.40 per 10 then the percentage of gain or loss...**
1) 10% loss నష్టం 2) 10% gain లాభం
3) 20% loss నష్టం 4) 20% gain నష్టం

**Solution:**
**Answer - 3**




$\therefore \frac{1}{5} = 20\% (\text{loss})$

35. **50×10000+0×1000+8×100+0×10+7×1 is same as**
1) 50087 2) 500807 3) 5807 4) 5087

**Solution:**
**Answer - 2**
**50000 + 0 + 800 + 0 + 7 = 50807**

బీవీ రమణ
డైరెక్టర్, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

